జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 24 | ఏప్రిల్, 2025 | పేజీలు 4

# ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆడపిల్లలకు సమానంగా అవకాశాలు కల్పించడం మన ఇంటి నుండే ప్రారంభించాలి**

**మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మాఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతులకు 23 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలనిహాకలెక్టర్హాసూచించారు. ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే జనరల్ మేనేజర్‌ని కలిసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి..

2 లో



## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి**



**కూసుమంచి, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం పాలేరు నియోజకవర్గం పర్యటించనున్నట్లు ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామం నందు అంతర్గత డ్రైనేజీకి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 8:30గంటలకు కూసుమంచి మండలం నేలపట్ల గ్రామం నందు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అలాగే నేలకొండపల్లి మండలంలోని సుర్దేపల్లిలో హైలేవల్ బ్రిడ్జి శంఖుస్థాపన, నాచేపల్లిలో కొత్త కొత్తూరు నుంచి వల్లబీ వరకు రోడ్డు మరమ్మతుల నిర్మాణానికి శంఖుస్థాపన, ముజ్జుగూడెంలో భూ భారతి అవగాహన కార్యక్రమం సందర్భంగా జరిగే గ్రామసభకు హాజరుకానున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఏదులాపురం మున్సిపాలిటీలోని ఇందిరమ్మ కాలనీ పస్ట్ ఫేజ్, అనంతరం ఖమ్మం క్యాంప్ కార్యాలయంకు చేరుకోనున్నట్లు తెలిపారు. రాత్రి 7.30గంటలకు శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ, సిడిసి చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు అభిమానులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**తిరుమలాయపాలెం మండలంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి**



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి :** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో రూ. 1.30 కోట్ల ప్లాన్ నిధులతో గ్రామం ఇరువైపుల 1.5 కి.మీ. మేర నిర్మించే సైడ్ డ్రెయిన్ల - మిగతా 4లో

# తాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో తాగునీటి సరఫరా జరగాలి**

**భూగర్భజలాల పెంపుకై ఇంకుడుగుంతల నిర్మాణంకు ప్రజలు సహకరించాలి**

**ఇంకుడుగుంతుల నిర్మాణాలు, తాగునీరుపై మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ఠ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ అన్నారు. బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, ఇంకుడుగుంతల నిర్మాణం పై అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంటింటికి త్రాగునీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలోఅప్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి వేసవి కాలంలో ఎక్కడ తాగునీటి - మిగతా 3లో

## రైల్వే జనరల్ మేనేజర్‌ని కలిసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి వినతి, హామీ ఇచ్చిన రైల్వే జి. యం దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి గతంలో సర్వే పూర్తయినప్పటికీ భూసేకరణకు నిధులు మంజూరు చేయకపోవడంతో అండర్ బ్రిడ్జి నిర్మాణం జరగపోవడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయమై ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి నిన్న ధంసలాపురం అండర్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని రైల్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణం, చేపట్టకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. అట్టి విషయమై ఈరోజు సికింద్రాబాద్ రైల్వే జీఎం నీ కలసి దంసలాపురం అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణం భూసేకరణకు కొరకు నిధులు మంజూరు చేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కోరగా రైల్వే జీఎం సానుకూలంగా స్పందించిన నిధుల మంజూరు కి హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ సందర్భంగా గతం లో రద్దు చేసిన రైళ్లను తిరిగి పున:రుద్ధరించాలని ఖమ్మం, బోనకల్, ఎర్రుపాలెం మరయు డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వెళ్ళే మార్గంలో గాంధీనగర్ స్టేషన్ లో రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే జీఎంని కోరండం జరిగింది.

## నేటి నుండి రోటరీనగర్ వీధి వ్యాపారుల ప్రాంగణంలో మామిడి రైతు బజార్

### జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల ప్రకారం రోటరీ నగర్ "వీధి వ్యాపారుల ప్రాంగణం"లో నేటి నుండి సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయ కేంద్రాన్ని "మామిడి రైతు బజార్" మామిడి రైతులచే ఏర్పాటు చేయబడుతుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మామిడి రైతు బజార్ నందు రైతులు నేరుగా తమ మామిడి పండ్లను వివిధ రైపనింగ్ చాంబర్లో సహజ సిద్ధంగా మాగించిన, తాత్కాలిక మామిడి పండ్ల విక్రయ కేంద్రం ద్వారా విక్రయించడానికి జిల్లా కలెక్టర్ కృషి చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఖమ్మం నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా రైతులను ప్రోత్సహించాలని ఉద్యానవన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పహల్గాం దాడి అత్యంత దారుణం

### డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక పహాల్గంలో బైసరన్ లో జరిగిన ఉగ్రదాడి దారుణమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో నిన్న జరిగిన దాడిలో అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోవడం ఇది బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనం అని ఇలాంటి దాడులు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండే రాజ్యాంగాన్ని నెరవేర్యం చేయాలి రాజ్యాంగాన్ని మార్చాలి అనే ఆలోచన తప్పితే దేశ ప్రజలు అవసరాలు ఈ ప్రభుత్వానికి ఏమీ పట్టవు ఇలాంటి దాడలు వల్ల అమాయక ప్రజలు మరణించడం చాలా దురదృష్టకరం ఈ తప్పిదానికి పూర్తి బాధ్యత బీజేపీ ప్రభుత్వం మోడీ, షా లాదేనని ఈ ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని ఈ సందర్భంగా బిజెపి వ్యతిరేక విధానాలను ఖండించినారు మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి విశ్వాసం వ్యక్తం చేశారు.

# 25 నుండి ఖమ్మంలో ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలు

### రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి భవిష్యత్ పోరాటాలకు వేదిక కానున్న ఖమ్మం

### రాష్ట్ర వ్యాప్తంగా 600మంది ప్రతినిధులు హాజరు, అతిథులుగా ప్రముఖులు హాజరు

### పలుతీర్మాణాలు చేయనున్న రాష్ట్ర మహాసభలు, విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు

### బహిరంగ సభ, ప్రదర్శనకు ఖమ్మం జిల్లా విద్యార్థిలోకం కదిలి రావాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర5వ మహాసభలు ఈనెల ఏప్రిల్ 25నుండి 27వరకు ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్నాయని ఈ మహాసభలను ఖమ్మం జిల్లా విద్యార్థిలోకం జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు కోరారు. సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, ఖమ్మం జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షుడు డి.వెంకటేష్ లతో జరిగిన విలేఖరుల సమావేశంలో టి.నాగరాజు మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో 2002 తర్వాత రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న రాష్ట్ర మహాసభలలో 33 జిల్లాల నుండి10రాష్ట్ర యూనివర్శిటీలు,06సెంట్రల్ యూనివర్శిటీలు నుండి 600 మంది విద్యార్థి ప్రతినిధులు 3రోజుల పాటు పాల్గొంటారని తెలిపారు. మొదటిరోజు 25న ఉదయం 11:00 గంటలకు జడ్పీ సెంటర్ నుండి వేలాది మందితో ప్రదర్శన ప్రారంభం అవుతుందని అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభలో ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షుడు వి.పి.సాను, సినీ నటుడు మాదాల రవి, ఆహ్వాన సంఘం చైర్మన్ మువ్వా శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు తదితరులు పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో ఉన్న పెండింగ్ స్కాలర్షిప్స్ ,ఫీజు రీయంబర్స్ గత ఆరేళ్ళ నుండి ఇవ్వడం లేదని తక్షణమే వాటిని విడుదల చేసేలా ప్రభుత్వం పోరాట రూపకల్పన చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ విద్యారంగానికిఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సరం చేస్తోందని వాటిగురించి మహాసభలో చర్చిస్తామని తెలిపారు. దేశంలో నూతన విద్యావిధానం పేరుతో విద్యాకేంద్రీకరణ చేస్తోందని నూతన విద్యావిధానం అమలు చేస్తూ విద్యా విధానాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తుంది దానికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ చేసే పోరాటాలలో విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మొట్టమొదటిసారి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ప్రాతినిధ్యం ఇస్తోందని ఈ మహాసభలను ఖమ్మం జిల్లా విద్యార్థుల్లోకం మేధావులు విద్యావంతులు విజయవంతం చేసేదాని కోసం సహకరించాలని 25వ తేదీన నిర్వహించే ర్యాలీ బహిరంగ సభలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దొంతబోయిన వెంకటేష్, నాయకులు వినోద్, లోకేష్, త్రినాథ్, సుశాంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు



**తల్లాడ, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు బుధవారం మండలంలో వివిధ గ్రామాలలో పలు శుభకార్యాలకు హాజరయ్యారు. శిరీషా,వినోద్ ల వివాహ కార్యక్రమంలో వైరా పట్టణంలో కమ్మవారి కళ్యాణ మండపంలో స్వర్ణ వెంకట్రామయ్య – సుజాత దంపతుల కుమార్తె చిరంజీవి శిరీష వివాహం వరుడు చిరంజీవి వినోద్ తో బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ప్రసన్న – గోపీనాథ్ ల వివాహ కార్యక్రమంలో తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాజబోయన సైదులు – నాగమల్లేశ్వరి దంపతులు కుమార్తె వధువు చిరంజీవి ప్రసన్న వివాహం ముచ్చింతల గ్రామానికి చెందిన వరుడు చిరంజీవి గోపీనాథ్ తో బుధవారం వారి స్వగృహం రెడ్డిగూడెంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ తల్లాడ టౌన్ అధ్యక్షులు జివిఆర్,మిట్టపల్లి గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ జానీ,నరేష్,రమేష్ పాల్గొన్నారు.

# నూతన వధువురులను ఆశ్వీరదీంచిన నాయకులు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి :** బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ కుమారుడు వివాహాం బుధవారం మండల కేంద్రంలో జరిగింది. నూతన వధువరులు సాయికుమార్-రమాదేవి లను పలువురు ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో బీజెపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, బీజెవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జెర్రిపోతుల అంజని, చెరువు స్వర్ణ, బోయిన వేణు, కడియాల నరేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, కమదన ప్రవీణ్, సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి. జర్నలిస్ట్ సంఘం నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, గొలుసు ఆంజనేయులు, మల్లేల ఉపేందర్, – గంజికుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# రైతుల భూములను భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం

### రైతుల భూములను భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం

### జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

### భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం

### ఎర్రుపాలెం మండలం జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 అవగాహన సదస్సును నిర్వహించిన జిల్లా రెవెన్యూ అధికారిణి




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. బుధవారం జిల్లా రెవెన్యూ అధికారిణి, ఎర్రుపాలెం మండలం జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టం లో కీలక అంశాలు, చట్టంలోని వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత, ఎర్రుపాలెం మండల ఎంపిడివో సురేందర్, తహసీల్దార్ ఉషా శారద, వ్యవసాయ శాఖ ఏడి స్వర్ణ విజయ చంద్ర,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

### కూసుపంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత

**కూసుమంచి, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని కిష్టాపురం పోచారం గ్రామాలలో వ్యవసాయ శాఖ డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, భూసార పరీక్షను నిర్వహించి విశ్లేషణ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షలను ప్రతి





రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా చేయించుకోవాలని ఈ విధంగా చేయించుకోవడం వల్ల మన భూమిలో పోషక విలువలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని దానినిబట్టి అదనంగా ఏ మోతాదులో పోషకాలను అందించాలి, ఏ ఎరువులను ఎంత మేర వాడాలి అన్నది తెలుస్తుందని వివరించారు. డిజిటల్ గ్రీన్ సంస్థ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహించబడతాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని భూసార పరీక్ష యొక్క విశ్లేషణ పత్రాన్ని 15 నిమిషాల్లో రైతుకు అందజేస్తామని డిజిటల్ గ్రీన్ లీడ్ కోఆర్డినేటర్ యశోద తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ ఈ భూసార పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ప్రియాంక, సాయిరాం రైతులు పాల్గొన్నారు.

### కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన ఖమ్మం జిల్లా టీజీఇజేఏసీ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జమ్ము కాశ్మీర్లోని పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని పిరికిపంద చర్యగా టీజీఇజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. కాల్పుల్లో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీజీవోస్ కార్యదర్శి మోదుగు వేలాద్రి టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గం మరియు టీజీఓస్ జిల్లా కార్యవర్గం, టి జి ఇ జే ఎ సి మహిళా విభాగం పాల్గొన్నారు.



# తాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టాలని అన్నారు. త్రాగునీరు సరఫరా సమయపాలనంగా ఇచ్చే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రతి కమర్షియల్ భవనాలు, అపార్ట్మెంట్, వ్యాపార సముదాయాలు, ఇంటి ప్రక్కన ఖాళీ స్థలం ఉన్న వారు ఇంకుడుగుంతల ఏర్పాటును తప్పనిసరిగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తమ పరిధిలో వార్డ్ ఆఫీసర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఇంకుడుగుంతల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని భూగర్భజలాలుగా మారుస్తూ నీటి నిల్వలను మెరుగుపరచవచ్చని అన్నారు. దోమల వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలను విజయవంతం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి :** ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున రాష్ట్రమహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలు ఈనెల ఏప్రిల్ 25 ,26, 27 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర అవుతున్నా కూడా విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు, పెండింగ్లో ఉన్న దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతున్నారన్నారు రాష్ట్రానికి ఇప్పుటీ వరకు విద్యశాఖ మంత్రి లేరన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మేధావులతో చర్చించి రాబోవు భవిష్యత్తు కార్యాచరణలను ఎజెండాలను ఎంచుకొని భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు చేసే విధంగా ముందుకు వెళ్తామన్నారు ఈ మహాసభలకు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్, ప్రణయ్, వీరబాబు, గణేష్, వినయ్, లక్ష్మీ మానస, పావని, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాలలో 470/465 సాధించిన ఆటోడ్రైవర్ కుమార్తె గాదరి హర్షిని




**తిరుమలయపాలెం, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** : ఆనందంతో ఆటో డ్రైవర్ వెంకన్న తిరుమలాయపాలెం మండల పరిధి లోని జల్లేపల్లి గ్రామానికి చెందిన గాదరి వెంకన్న సుమలత ప్రథమ పుత్రిక గాదరి హర్షిని ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువు తుంది మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో 470/465 మార్కులు సాధించి తల్లిదండ్రులకు గ్రామానికి గొప్ప పేరు తీసుకొచ్చారు. తండ్రి వెంకన్న ఆటో డ్రైవర్ గా పని చేస్తాడు. తల్లి ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు కూతుళ్ళు ( హర్షిని,హాసిని) ఇద్దరిని కష్టపడి చదివిస్తున్నారు. ఇద్దరూ మొదటి నుండి చదువులో చురుకైన విద్యార్థులని తండ్రి వెంకన్న తెలియజేశాడు. పిల్లల చదివే సంపాదనగా జీవనం సాగిస్తున్నామని వారి యొక్క ఉన్నత లక్ష్యాన్ని సాధించే వరకు ఎంత కష్టమైనా చేస్తామని తల్లిదండ్రులు తెలియజేశారు. ఈ సందర్భంగా మంచి మార్కులతో ఘన విజయం సాధించినందుకు తల్లిదండ్రుల సంతోషంతోపాటు కాలేజీ ప్రిన్సిపాల్ సిబ్బంది, గ్రామస్తులు, బంధుమిత్రులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మంచి ర్యాంకులతో విజయంసాధిస్తూ సివిల్స్ లక్ష్యంగా చదువుతానని హర్షిని తెలియజేశారు.

## పహాల్గాం దాడి అత్యంత దారుణం

### కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్



**కూసుమంచి, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** : స్థానిక పహాల్గంలో బైసరన్ లో జరిగిన ఉగ్రదాడి దారుణమని కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజమ్మూ కాశ్మీర్ లో నిన్న జరిగిన దాడిలో అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోవడం ఇది బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనం అని ఇలాంటి దాడులు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండే రాజ్యాంగాన్ని నెరవేర్చం చేయాలి రాజ్యాంగాన్ని మార్చాలి అనే ఆలోచన తప్పితే దేశ ప్రజలు అవసరాలు ఈ ప్రభుత్వానికి ఏమీ పట్టవు ఇలాంటి దాడులు వల్ల అమాయక ప్రజలు మరణించడం చాలా దురదృష్టకరం ఈ తప్పిదానికి పూర్తి బాధ్యత బీజేపీ ప్రభుత్వం మోడీ, షా లాదేనని ఈ ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని ఈ సందర్భంగా బిజెపి వ్యతిరేక విధానాలను ఖండించినారు మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఆటో పల్టీ మహిళ మృతి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** :ఆటో పల్టీ కొట్టిన ఘటన లో ఓ మహిళ కూలీ మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని శంకర గిరితండాకు చెందిన వ్యవసాయ కూలీలు ముదిగొండ మండలం లోని మాధాపురం లో మిర్చి తోట వేరేందుకు ప్రతీ రోజు కూలీలు వెళ్తున్నారు. రోజు మాదిరిగానే బుధవారం ఆటోలో కూలీలు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఆటో పల్టీ కొట్టింది. దీంతో ఆటో ఉన్న మా ధవి(25) అనే మహిళ తీవ్రంగా గాయ పడటంతో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ, మృతి చెందింది. అదే విధంగా ఆటోలో ప్రయాణిస్తున్న మరి కొంత మంది కూలీలకు స్వల్ప గాయాలైయ్యాయి.

## రెవిన్యూ సదస్సు దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్

**నేలకొండపల్లి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** : భూ హక్కుల సమోదు ప్రక్రియ కోసం రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజిమ్మిలాన్ సూచించారు. మండల తహశీల్ కార్యాలయం ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తుల స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. ఎలాంటి భూ సమస్యలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టం ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చట్టం పరిధిలో శాశ్వత పరిష్కారాలకు మార్గం సూచించారు." ప్రతీ దరఖాస్తు ను క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి ప్రజలకు, న్యాయం చేయాలని సూచించారు. గత చట్టం కంటే మెరుగైన అంశాలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ యం.రాజేశ్వరి. ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, వ్యవసాయ మార్కెట్యుమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. హెల్ప్ డెస్క్ లో అదనపు సిబ్బంది ని ఏర్పాటు చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ ను కోరారు. అదే విధంగా మండలం లో హెల్ప్ డెస్క్ గురించి విస్తృతంగా ప్రచారం చేయించాలని కోరారు. గ్రామ సభల వలన అధికారులు, సిబ్బంది అంతా సభల వద్ద ఉండటం వలన కార్యాలయం లో వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చే వారు కొంత ఇబ్బంది పడుతున్నారని సర్టిఫికెట్ల కోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.






## పహల్గాం ఉగ్ర దాడి అనాగరిక చర్య



**కూసుమంచి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)**: జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో అత్యంత క్రూరంగా దాడి చేసి 26 మంది భారత పౌరులను చంపేయడం అత్యంత దారుణ చర్యగా తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి పోశం నాగార్జున దీనిని తీవ్రంగా ఖండించారు. సాధారణ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడిగి మరీ కాల్పులు జరిపి, దొరికిన వాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్లు కాల్చి రక్తశక్తం చేసి మరణహోమం చేసిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా అభివర్ణిస్తున్నామన్నారు. 26 మంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రముఖలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. పాకిస్తాన్కు చెందిన టెర్రరిస్ట్ గ్రూపులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. టెర్రర్ ఎటాకు యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోంది.మతం ముసుగులో హిందూ మతం అడిగి మరీ చంపడం అత్యంత దారుణ చర్య. ఈ దాడి తీవ్రమైన దిగ్భ్రాంతికరం. ఇది అమానవీయ చర్య, క్షమించరానిది. ఉగ్రదాడులకు పాల్పడే వారిపై యావత్ దేశం ఐక్యంగా పోరాడుతుంది. జమ్మూ కాశ్మీర్ లో సాధారణ పరిస్థితి కొరకు ప్రభుత్వం కృషి చేయాలి. పౌరుల ప్రాణాలకు పగడ్బందీ రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. మతం ముసుగులో భారత్ దాడులు చేసే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని భారత ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పనులకు శంకుస్థాపన, ఏలువారిగూడెం గ్రామంలో రూ. 20 లక్షల ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామన్నారు. ఉగాది నుండి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నట్లు, ప్రతి పేదవారు కడుపునిండా భోజనం చేస్తున్నారన్నారు.భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెస్తున్నట్లు, పైలట్ ప్రాజెక్ట్ గా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంతో కాలంగా అపరిష్కారంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని మంత్రి అన్నారు. ధరణి చట్టంతో అభద్రతకు లోనయిన ప్రజలకు భూ భారతి చట్టంతో భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసిల్దార్ సుధీర్, పి ఆర్ జె ఈ ప్రపుల్ల కుమార్, ఏపీవో నరసింహారావు, ఏడి సరిత, ఏవో సీతారాం రెడ్డి, ఆత్మ కమిటీ పాలేరు డివిజన్ కన్వీనర్ చావళి రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసాయం నరేష్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మాజీ జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నల్లమల్ల ప్రతాప్, ఉప్పునూతల నాగేశ్వరరావు ఉన్నం రాజశేఖర్, మిరియాల విక్రం రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, కొప్పుల రాంరెడ్డి, పోట్ల కిరణ్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, ఏలువారిగూడెం మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి, యల్లారెడ్డి, అశోక్ రెడ్డి, సంద్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, మద్దికుంట్ల యమునా రెడ్డి, రేఖ వినోద్ కుమార్, గిండు గోపి, గుగులోతు బావు సింగ్, గాజుల ఉపేందర్, చామకూరి శ్రీనివాస్, గుగ్గిళ్ళ అంబేద్కర్, వార వెంకటేశ్వర్లు , అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.